NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక — మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు — సోమవారం 23-12-2024





# టూరిస్ట్ బస్సును వెనుక నుండి ఢీ కొట్టిన కారు మహిళ మృతి







**పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 22.**

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, శ్రీశైలం వెళ్లే రహదారిలో గల మల్లికార్జున నగర్ సాల్ ఫీర్ హొటల్ వద్ద ఆదివారం వేకువ జాము న నాలుగు గంటల సమయంలో మధ్యప్రదేశ్ నుండి శ్రీశైలం వెళ్తున్న టూరిస్ట్ బస్సును కర్నూలు నుండి శ్రీశైలం వెళ్తున్న సుజుకి ఎక్సెల్ సిక్స్, బి ఎస్ సిక్స్ స్మార్ట్ హైబ్రిడ్ కారు వేగముగా టూరిస్ట్ బస్సును వెనుక నుండి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మహిళ మృతి చెందింది. క్రిస్మస్ పండుగ సందర్భంగా కర్నూల్ లో నూతన దుస్తులు కొనుగోలు చేసి శ్రీశైలం క్రమములో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వంకే.మల్లిక (28), మృతి చెందగా భర్త మురహరి బాబురావుకు,కుమార్తె జోషికకు స్వల్ప గాయాలు అయ్యాయి, మృతి చెందిన వంకే మల్లిక మృతదేహాన్ని పెద్దదోనాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాల కు తరలించి. వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మృతురాలు వంకే మల్లిక శ్రీశైలం దేవస్థానంలోని వైద్యశాలలో నర్సు గా పని చేస్తున్నట్టు సమాచారం. పెద్ద దోర్నాల ఎస్సై. వి మహేష్ సెలవులో ఉండడంతో, పెద్దారవీడు ఇన్చార్జి ఎస్.ఐ. అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వంకే. మల్లిక మృతదేహాన్ని మార్కాపురం ప్రభుత్వ వైశాలకు పోస్టుమార్టం కొరకు తరలించారు.

# మినీ టెక్స్‌టైల్ పార్కులు, తయారీదారులను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (22 డిసెంబర్)**

తమిళనాడు ఈరోడ్ ప్రాంతంలో టెక్స్టైల్ పార్కులో తయారు అవుతున్న వస్త్రాలను పరిశీలించిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి . మల్లి ది డ్రేపర్, ఈరోడ్‌లోని ది ఫ్యాషన్ పాయింట్ లో మా టెక్స్టైల్ పార్క్ ప్రాజెక్ట్ గురించి వ్యవస్థాపకుడు పి.కె. జగన్నాథం చర్చించారు. తయారీ కర్మాగారం, డైయింగ్ యూనిట్, ప్రాసెసింగ్ యూనిట్ మరియు డిజైనింగ్ డిపార్ట్‌మెంట్ మొదలైన వాటిపై క్షేత్రస్థాయి అధ్యయనం కోసం చేనేత జౌళి శాఖధికారులతో పరిశీలించారు.

# తుంబూరు దయాకర్ రెడ్డి మనవడిని ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ



**ఖమ్మం:ప్రతినిధి నీలాగిరివార్త**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మనవడు ( పెద్ద కూతురి కుమారుడు ) అన్నప్రాశన వేడుకకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. నగరంలోని గొరిల్లాపార్క్ లో ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీ రఘురాం రెడ్డి వెళ్లి.. దయాకర్ రెడ్డి , రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులతో కలిసి చిన్నారిని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంరేవంత్ రెడ్డివి శవరాజకీయాలు

## అసెంబ్లీ సాక్షిగా తెరలేపిన రేవంత్

## బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

## దాసోజు శ్రవణ్ ధ్వజం

## కోర్టు పరిధి కేసుపై అసెంబ్లీ ఎలా మాట్లాడతారు?



**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త**

పవిత్రమైన శాసనసభ సాక్షిగా సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి శవ రాజకీయాలకు తెరలేపారని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్‌కుమార్ విమర్శించారు. అబద్దాల కోరు నాయకత్వం వహిస్తే అబద్ధాలకు హద్దులు ఉండవని, పవిత్రమైన అసెంబ్లీ గోడల మధ్య అడ్డంకులు లేకుండా వ్యాప్తి చెందుతాయని సీఎం తీరుపై తెలంగాణ భవన్‌లో మాట్లాడారు.రేవతి విషాద మరణం పై రాజకీయ ఆరోపణలు చేయడానికి అసెంబ్లీని వాడుకున్నట్లు ధ్వజమెత్తారు అల్లుఅర్జున్‌పై నమోదైన కేసుహైకోర్టు పరిధిలో ఉన్నప్పటికీ అసెంబ్లీలో ప్రస్తావించి కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని విమర్శించారు. ఇది ఆర్టికల్ 121, 211, నిబంధన 65(7) స్పూర్తిని ఉల్లంఘించినట్టే అవుతుందని తెలిపారు. శాసనసభ విధివిధానాలు,ప్రవర్తన నియమాల్లో ని 66, 82కు విరుద్ధమని పేర్కొన్నారు. ఇలాంటి అంశాన్ని సభలో మాట్లడేందుకు స్పీకర్ ఎలా అనుమతిచ్చారని ప్రశ్నించారు. నిజంగా రేవతి కుటుంబంపై సానుభూతి ఉంటే ఆమె కుటుంబానికి ఇప్పటిదాకా పరిహారం ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు థియేటర్ వద్ద సరైన భద్రతా చర్యలు చేపట్టకుండా అనుమతి ఇచ్చిన పోలీసులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.అసెంబ్లీ సాక్షిగా తన సోదరులకు ఎలాంటి అధికారాలు లేవని చెప్పిన సీఎం కొండారెడ్డిడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి మరణానికి కారకులైన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని దాసోజు శ్రవణ్ ప్రశించారు. సీఎం సోదరులే తన చావుకు కారణమని సూసైడ్ నోట్‌లో సోయిరెడ్డి స్పష్టంగాపేర్కొన్నా ఇప్పటి దాకా ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని పేర్కొన్నారు. హైడ్రా పేరిట పేదల ఇండ్ల ను కూలుస్తూ సీఎం సోదరుడికి మాత్రం నోటీసుల కేపరిమితం చేయడమేటని తెలిపారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో ఆక్రమణ లకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదురొంటున్న సీఎం సోదరులపై చర్యలేవని ప్రశ్నించారు.

# శ్రీశ్రీశ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు బివి మోహన్ రెడ్డి స్మారక క్రికెట్ పోటీలు



**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (22 డిసెంబర్**

ఎమ్మిగనూరు పట్టణంలో శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎంతో కోలాహలంగా జరుగుతున్నాయి. ఆదివారం రోజు ప్రత్యేకమైన మ్యాచ్ జరిగింది. కర్నూలు జిల్లా అండర్ 17 గర్ల్స్ టీం మరియు కర్నూలు జిల్లా అండర్ 14 బాయ్స్ జట్ల మధ్య లెదర్ బాల్ మ్యాచ్ జరిగినది. ఈ మ్యాచ్ లో మొదట అండర్ 17 గర్ల్స్ టీం బ్యాటింగ్ చేసి 16 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 105 పరుగులు చేయడం జరిగినది. తరువాత బ్యాటింగ్ చేసిన అండర్ 14 బాయ్స్ జట్టు కేవలం రెండు వికెట్లు నష్టపోయి 106 పరుగులు చేసి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించారు..

ఈ మ్యాచ్ కు ముందు ఎమ్మిగనూరు పట్టణ సిఐ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరచడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే అని రెండిటిని స్పోర్టివ్ గా తీసుకొని మరింత రాణించాలని ఆకాంక్షించారు. తర్వాత జరిగిన మరో మ్యాచ్‌లో లెవెన్ టైగర్స్ మంత్రాలయం విస్ హైటెక్ లెవెన్ ఎమ్మిగనూరు జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో హైటెక్ లెవెన్ జట్టు లెవెన్ టైగర్స్ మంత్రాలయం జట్టుపై ఏడు వికెట్ల తేడాతో గెలుపొందారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులను టోర్నమెంట్ నిర్వాహకులు రంగస్వామి గౌడ్, సురేష్ చౌదరి, దోమ భీమేష్, భార్గవ్ యాదవ్ సుధీర్ కుమార్, తదితరులు అందజేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం కొత్తకొండ శ్రీనివాస్ కుమార్తె వివాహంలో పాల్గొని. నూతన వధూవరులను ఆశీర్వదించిన. గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్. రాజనాల శ్రీహరి.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల



**ఖమ్మం, నీలగిరి వార్త డిసెంబర్ 22:**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జర్రిపోతుల అంజని పిలుపునిచ్చారు. ఆదివారం పాలేరు నియోజకవర్గం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు కిరణ్ రూరల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి రమణ, రూరల్ మండలం ఉపాధ్యక్షుడు బేతంపూడి మధుకి గోళ్ళపాడు, పోలేపల్లి యువజన కాంగ్రెస్ నాయకులు భారీ బైక్ ర్యాలీతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారికి ఘన సన్మానం చేసారు. ఈ సందర్భంగా జెర్రిపోతుల అంజన మాట్లాడుతూ ఈ సందర్భంగా అంజని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బిజెపి వ్యతిరేక విధానాల్ని ప్రజలకు అర్ధమయ్యే లా వివరించాలని ఆయన సూచించారు.కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేదాకా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడు లాగా పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్ మద్ది మల్లారెడ్డి గార్ల సందీప్ సింగిరెడ్డి బోసిరెడ్డి గార్ల శేఖర్ గౌడ్ బత్తిని యాలాద్రి గార్ల సతీష్ కొండ మనోజ్ కుమార్ కొండ ప్రశాంత్ బత్తుల వెంకన్న బత్తిని మహేష్ ఎలక మణి గార్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి





దేవరకొండ నీలగిరి వార్త

ప్రతి ఒక్కరూ అయ్యప్ప స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణములో అయ్యప్ప దేవాలయంలో పడి పూజ సందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నీల రవికుమార్, గౌరవాధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి, గురుస్వామి, అధ్యక్షులు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్ ,కోశాధికారి చిలువేరు శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు చేరుపల్లి యల్లయ్య, రమావత్ మోహన్ కృష్ణ, రమావత్ తులిసిరం, వడ్త్యా బలు, పగిడిమర్రి సతీష్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ప్రమాణ స్వీకారోత్సవం

**29న ప్రమాణ స్వీకారం**

**భారీగా తరలి రావాలని కోరిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఈనెల 29 ఆదివారం ఉదయం 10 గంటలకు ధనుంజయ గార్డెన్ ఫంక్షన్ హాల్ రేడియో స్టేషన్ ఎదురుగా విజయవాడ రోడ్డు హయత్నగర్ హైదరాబాదులో నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. దేవరకొండ నుండి ప్రమాణ స్వీకారానికి తరలిరావాలి .దేవరకొండ పట్టణం నుండి చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ జిల్లా నాయకులు తరలివచ్చి ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బానోతు బంగ్యా నాయక్ మృతి పార్టీ కి తీరనిలోటు..



నీలగిరి వార్త గరిడేపల్లి :

మండలంలోని, కల్మల్ చెర్వు సోమ్లా తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బానోతు బంగ్యా నాయక్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. బంగ్యా నాయక్ మృతి చాలా బాధాకరమని వారి పవిత్ర ఆత్మ కు శాంతి కలగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్ , గరిడేపల్లి మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య,మాజీ డైరెక్టర్ షేక్ దస్తగిరి, సీనియర్ నాయకులు కె.వెంకటనారాయణ, గుగులోతు జమ్మ్యా, గుగులోతు రవీందర్ నాయక్ భూక్య వెంకట్ నాయక్ బానొవత్ వెంకటరమణ నాయక్ బానోవత్ శీను నాయక్ బానోతు రామారావు నాయక్ మరియు స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మహా ఊరేగింపు

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 38వ మండల పూజ మహోత్సవాన్ని పురస్కరిం చుకొని ఆదివారం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా మహిళల కోలాటాలు అయ్యప్ప స్వాముల భజనలు కోలాటాలతో స్వామియే శరణం శరణం అయ్యప్ప అంటూ పురవీధుల గుండా ఊరేగింపు సాగింది. ఈ సందర్భంగా స్వాములు స్వామివారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు స్వాములు పెద్ద ఎత్తున హాజరై ఊరేగింపును విజయవంతం చేశారు.

# అమిత్ షాను గద్దె దింపే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి



ఎల్కతుర్తి మండల కేంద్రంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పాలాభిషేకం.. ఎల్కతుర్తి మండల నవభారత్ భవన నిర్మాణ సంక్షేమ మండలి అధ్యక్షులు. రేణిగుంట్ల సాంబయ్య %డ% బీసీ మైనారిటీ ఎస్టీ ఎస్సీ ఎల్కతుర్తి మండల కన్వీనర్ జల్లి సారయ్య గారాల ఆధ్వర్యంలో బ్లాక్ కండువాళ్ళతో నిరసన మూడు కూడాల చౌరస్తాలో నిరసన తెలిపినారు.. భారత పార్లమెంట్ ఉభయసభల సమావేశాల్లో హోమ్ మినిస్టర్ అమిత్ షా . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అనుచిత వాక్యాలు చేసినందుకు తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో అమిత్ షాను వెంటనే ఎంపీగా మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని వర్గాల విద్యార్థి మేధావి కార్మిక కర్షక ప్రజా సంఘాల దళిత సంఘాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఐక్యం చేసి అమీషాను గద్ద దింపే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపినారు అలాగే భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేసినా మోడీ అమిత్ షా కుట్రలు ఫలించినందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై అనుచిత వాక్యాలు దీనిలో భాగంగా చేసినారు వీరి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్న ప్రతివారికి జై భీములు తెలిపినారు.. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుక్కముడి చంద్రరావు.. వికలాంగుల సంక్షేమ మండలి మండల కన్వీనర్ అంబాల సంతోష్.. డ్రైవర్ స్ యూనియన్ ఎల్కతుర్తి మండల కన్వీనర్ అంబాల రవీందర్.. బహుజన నాయకులు బిక్షపతి ఎర్ర ప్రకాష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపువెంకటేష్..

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజ

**108 మందితో కుంకుమార్చన**

**1,21,000 రూపాయలతో వేలంపాటలో కలశాన్ని దక్కించుకున్న పందిరి వెంకన్న జ్యోతి దంపతులు**

**భారీ ఎత్తున హాజరైన మహిళా భక్తులు**

**అల్పాహారం అందజేత**

**కుంకుమార్చనలో పాల్గొన్న మహిళకు డ్రా ద్వారా చీర అందజేత**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 38 వ, అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం దేవాలయంలో 108 మంది మహిళలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం తెల్లవారుజామున స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా కుంకుమ పూజ అనంతరం స్వామివారి ముందు ఏర్పాటుచేసిన కలశం వేలంపాట నిర్వహించారు పట్టణానికి చెందిన పందిరి వెంకన్న జ్యోతి దంపతులు 1,21,000 రూపాయలకు దక్కించుకున్నారు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను డ్రా ద్వారా గుర్తించి డ్రాలో గెలుపొందిన రాగిణి లావణ్యకు ఆలయ గౌరవ అధ్యక్షులు తన సొంత నిధులతో చీరను బహుకరించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలతో పాటు అన్న ప్రసాదాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి, అధ్యక్షులు పెండెంకారు నాగేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్, కోశాధికారి చిలువేరు శ్రీనివాసులు, గున్న రాంరెడ్డి, గోపాల శీను, చండీస్వర్ మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కలశాన్ని దక్కించుకున్న దంపతులు

**లక్ష 21,000 రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్న పందిరి వెంకన్న జ్యోతి**

**ఆలయ కమిటీ సభ్యులు ఘన సన్మానం**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం 38వ మండల పూజా మహోత్సవాన్ని నిర్వహించారు ఆదివారం దేవాలయాల్లో 108 మంది మహిళల కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది ఆలయం లో కలశం వేలంపాట నిర్వహించారు ఈ సందర్భంగా బేలం పాటలో కలశాన్ని 1,21,000 కు మందిని వెంకన్న జ్యోతి దంపతులకు దక్కించుకున్నారు అనంతరం చిలువేరు చిలువేరు చంద్రమౌళి గురు స్వామి ఆయన సొంత డబ్బుతో కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు డ్రా పద్ధతిన గెలుపొందిన రాగిణి సౌజన్యకు అందించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సోమ నరేందర్ కోశాధికారి చిలువేరు శ్రీనివాసులు జయంతి ముత్తమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చురుకుగా బూత్ కమిటీలను నిర్వహిస్తున్న మండల అధ్యక్షుడు



ఎల్కతుర్తి మండలంలోని జిలుగులు గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది,, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముస్కే వెంకటేష్, పల్లెపాటి మధుకర్, అరేపల్లి వినోద్, జిలుగులు గ్రామ ఎన్నికల ఇంచార్జీ చిదురాల వెంకటేష్, ముస్కె కుమార్ స్వామి, రంజిత్, స్వామి, కరుణాకర్, శివ, రాజు తదితులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ, భవాని నగర్ లోని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఆదివారం మహాపడిపూజను వైభవంగా నిర్వహించారు. ఉదయం 10గంటలకు బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామిచే ఇమ్మడి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వామి మహాపడి పూజను భక్తిశ్రద్ధలతోజరిపారు.స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతం మారుమోగింది ఇనుగుర్తి మధు అయ్యప్ప కళాబృందం అయ్యప్పమాలధారులు ఆలపించిన అయ్యప్ప పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి.అయ్యప్ప పడిపూజ ముగిసిన వెంటనే పరకాల ఎమ్మెల్యే శ్రీ ప్రకాశ్ రెడ్డి గారు అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నదానం చేసారు. అనంతరం అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులు పాదాభివందనాలు చేశారు.

# రింగుల చెట్టు చిన్నోడు డీజే ఫుల్ సాంగ్ రిలీజ్

**ప్రేక్షక ఆదరణ పొందిన డిజె సాంగ్**

**స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ లో విడుదల**

**యువత యూట్యూబ్ సాంగ్స్ నిర్మించి విజయాలు సాధించాలి**

**మరిన్ని విజయాలు సాధించాలి**

**అంజి బాబును అభినందించిన పలువురు**



దేవరకొండ నీలగిరి వార్త

రింగుల జుట్టు చిన్నోడు నేటి యువత కోరుకునే రీతిలో బావ మరదల సరసాలతో జానపదాలతో కూడిన యూట్యూబ్ సాంగ్ మంచి ప్రేక్ష ఆదరణ తో పాటు ఫోక్ యాక్టర్ ముశిని అంజి బాబుకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువస్తుందని పాట ద్వారా నిరూపణ అయిందని దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ముసిని అంజిబాబు ఫోక్ యాక్టర్ గా నిర్మాతగా ముశిని యశ్వంత్ లక్ష్మణ్ నిర్మించిన రంగుల జట్టు చిన్నోడు డీజే ఫుల్ సాంగ్ ఫ్రీ రిలీజ్ ఈవెంట్ సాంగ్ లాంచ్ చేసి మాట్లాడుతూ స్కేటింగ్ తో పాటు మంచి డాన్స్ చక్కటి లిరిక్స్ తో మంచి మ్యూజిక్కు సన్నివేశాలను కలగలిపిన రింగుల జట్టు చిన్నోడు అత్యద్భుతంగా ఉందని తెలిపారు. మూసిని అంజి బాబు తాను అనుకున్న కలలను నెరవేర్చుకోవడం కోసం ఎంతో కష్టపడి పలు యూట్యూబ్ సాంగ్స్ ను తీసి దేవరకొండ ప్రాంతంలో లాంటి నుండి కూడా ఇలాంటి సాంగ్స్ తీయడం గొప్ప విషయమని తెలిపారు . తెలంగాణ యాస ప్రాసతో నిర్మించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ సందర్భంగా సింగర్ అద్దంకి శ్రీనివాస్ కరాటే మాస్టర్ చైతన్య లు మాట్లాడుతూ తమకు అవకాశం కల్పించి తమ నుండి ఎంతో నైపుణ్యాన్ని రాబట్టాడని అన్నారు ఇక



ముందు సైతం తాము సహకరించడానికి ముందుకు వస్తామని తెలిపారు. అతిథులుగా విచ్చేసిన నక్క వెంకటేష్ యాదవ్, కొండ్ర శ్రీశైలం యాదవ్, జగన్ మాస్టర్, వి వి రావు, పులిపాటి ధనుంజయ్, పొన్నబోయిన సైదులు ,చంటి సాయి, పౌల్రాజ్, నల్ల నరసింహ ,భూష రాజు రాములు, దానయ్య , కంబాలపల్లి ఆనంద్ ,వైయస్ కరుణాకర్ , నాగేటి హరీష్ ,ముసిని సత్యం, ముసిని అంజన్, ముసిని శ్రీరాములు, ముసిని అంజిబాబు , ముసిని లక్ష్మణ ,యశ్వంత్ యూనిటీ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పగిడిమర్రి శివ, పగిడిమర్రి శ్రీధర్, పగిడిమర్రి వెంకటయ్య, గోపాల్ రావు, మర్రిచెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్, దొడ్డిజగతయ్య, 500 మంది ప్రేక్షాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలలో ప్రథమ స్థానంలో నుంచి బంగారు పతకం సాధించిన జడ్పీహెచ్ఎస్ ధర్మారావుపేట విద్యార్థి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



వరంగల్ జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి సత్యవాణి ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని ఓ సిటీ మైదానంలో సీఎం కప్ అథ్లెటిక్స్ వరంగల్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా సబ్ జూనియర్స్ అథ్లెటిక్ విభాగంలోని జావలిన్ త్రో కిడ్స్ విభాగంలో ఖానాపూర్ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ధర్మారావుపేట పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కర్రెచరణ్ ప్రతిభ చాటాడు. తన జావలిన్ను 27 మీటర్ల దూరం విసిరి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకానికి ఎంపికయ్యాడు. చరణ్ ప్రతిభను గుర్తించి జిల్లా స్థాయి క్రీడా అధికారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు . శనివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద డివైఎస్ఓ సత్యవాణి ఒలంపిక్స్ అసోసియేషన్ కార్యదర్శి బి కైలాస్ యాదవ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి సారంగపాణి తదితరులు చరణ్ ను అభినందించి బంగారు పథకం తో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. పాఠశాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఏ శ్రీనివాస్ చరణ్ కు గత కొంతకాలంగా జావెలింగ్ త్రో లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీనివాస్ తో పాటు చరణ్ లను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం. రతన్ సింగ్ , ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు రంగశాయిపేట లో జరిగిన కార్యక్రమంలో ప్రశంసించి అభినందించారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్లో గాంధారి మండల గండివెట్ గ్రామ మాజీ ఎంపీటీసీ కిష్టా గౌడ్ కుమార్తె వివాహా మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గారు. మాజీ ఎమ్మెల్యే గారి వెంట మండల బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సతీష్ కుమార్, సొసైటీ చైర్మన్ లు నర్సింలు, పటేల్ సాయిలు, సాయిరాం, ముదాం సాయిలు, బుచ్చయ్య, నాగం సురేందర్,రాజు, అరవింద్ గౌడ్, గండివెట్ అషు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదను మోహన్



ఎల్లారెడ్డి నియోజకవర్గం రాజంపేట మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ కు గురై మొకిరె ఎల్లయ్య మరణించగా వారి భార్య మంజుల గారికి నేడు ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రమాద చెక్కు 5 లక్షలు అందించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ .ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం గండివేట్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ కు పెద్దాపురం రాజు గారు మరణించగా వారి తల్లి కాషామ్మ గారికి నేడు ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రమాద చెక్కు 5 లక్షలు అందించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్.

# బాధితులను పరామర్శించిన చల్మెడ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామానికి చెందిన ఏలేటి తిరుపతి బాబాయ్ ఏలేటి సంజీవ్ అనారోగ్యంతో మృతి చెందగా బిఆర్ఎస్ యువ నాయకుడు నల్ల మధు నాయనమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందగా రైతు సంఘం నాయకులు బేతి సత్తయ్య మామయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు వారి వెంట మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి రాజరత్నాకర్ రావు భూమారెడ్డి నారాయణ గౌడ్ అజీమ్ జలంధర్ మధు సాయి యాదవ్ శేఖర్ రాజేందర్ తదితరులు ఉన్నారు.

# నూకలమర్రిలో 24 ఏండ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



## 1998 -2000 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## పాఠశాలలో పూర్వ విద్యార్థుల జ్ఞాపకార్థం ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రూరల్ మండలం నుకాలమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999 -2000 సంవత్సరంలో చదివిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించు కున్నారు ఈ సందర్భంగా అందరికీ గుర్తుండిపోయే విధంగా లక్ష రూపాయలతో పూర్వ విద్యార్థులు ఉచిత వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చిన్ననాటి జ్ఞాప కాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించు కున్నారు నాటి విద్యాబోధన తోనే ఈరోజు ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువర్యులను కొనియాడారు పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 24 సంవత్సరాల అనంతరం విద్యార్థులు అందరు కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. నేటితో అంతం కాకుండా పతినిత్యం ఈ స్నేహం పూర్వ సమ్మేళనం పతినిత్యం ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణం బీసీ సాధికారిత సంఘం కార్యవర్గం ప్రకటన



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



వేములవాడ పట్టణ బీసీ సాధికారిత కమిటీని వేములవాడ మున్నూరు కాపు సత్రం లో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం అనుమతితో రాష్ట్ర సంఘా అధ్యక్షులు కొండ దేవయ్య నాయకత్వం లో కమిటీని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పోలాస నరేందర్ ప్రకటించారు బీసీలకు చెందిన 25 కులాల నుండి నూతనంగా ఎన్నికైన పట్టణ బీసీ సాధికారిత కమిటీకి నియామక పత్రాలను అందజేసి వారిని నరేందర్ అభినందించారు పట్టణ బీసీ సాధికారిత కార్యవర్గం తూపూకారి సత్తయ్య అధ్యక్షులు రోళ్ళందుల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి గంగ శ్రీకాంత్ అధికార ప్రతినిధి కనపర్తి సుధాకర్ ఉపాధ్యక్షులు ,సాగరం రాజు ఉపాధ్యక్షులు కూర రవీందర్ ఉపాధ్యక్షులు నేరెళ్ళ నారాయణ గౌడ్ ఉపాధ్యక్షులు గుండ బోయిన రాజేందర్ ప్రచార కార్యదర్శి కుంభం రవీందర్ కార్యదర్శి మ్యాణ రాజేష్ కార్యదర్సి చందనం రవీందర్ కార్యదర్శి చింతల్ టానం దేవయ్య కార్యదర్శి మేడారం రవీందర్ కార్య నిర్వాహక కార్యదర్శి కానికరపు అనిల్ కార్య నిర్వాహక కార్యదర్శ గిన్నెల శ్రీనివాస్ కార్యనిర్వహక కార్యదర్శి మహ్మద్ రజాకు కార్యనిర్వహక కార్యదర్శి ఎల్పుల రాజయ్య కార్యవర్గ సభ్యులు చేను హెలపతి కార్యవర్గ సభ్యులు మంతెన దుర్గేశ్ కార్యవర్గ సభ్యులు దండ్ల ఉప్పలయ్య కార్యవర్గ సభ్యులు బుర్గుపెల్లి రామస్వామి కార్యవర్గ సభ్యులు అబ్బనవేని చక్రపాణి కార్యనిర్వహక కార్యదర్శి కోట రాజయ్య కార్యవర్గ సభ్యులు మల్యాల శ్రీను కార్యనిర్వహక కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు షేఖ్ అస్పర్ కార్యవర్గ సభ్యులు కంసాని శ్రీధర్ కార్యావర్గ సభ్యులు పోలాస నరేందర్ కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం సమావేశానికి అధ్యక్షత వహించి కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు నూతన నియమించబడిన పట్టణ బీసీ సాధికారిత సంఘం కమీటీనీ ఉద్దేశించి బీసీలు అంత ఐక్యంగా ఉండాలని సమస్యలపై పోరాడాలని జనాభా ప్రాతిపదికపై బీసీ ల హక్కులను సాధించు కోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ అన్నారు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ లకు ఎన్నో వాగ్దానాలను చేసి అధికారం లోకి ప్రభుత్వాలు వచ్చాయని బీసీ లకు ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను నెరవేర్చేదాక బీసీలు పోరాడాలనీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అన్నారు ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కార్యదర్శి పొలాస వాసు గారు పాల్గొనీ నూతన కమిటీని సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు కొండ కనకయ్య కౌన్సిలర్ మైలారము రాము బీసీ సంఘం జిల్లా నాయకులు రాపెల్లి వెంకట రమణ బీసీ నాయకులు ఎన్నారపు ఇస్తారి ఏన్నారపు లక్ష్మి నారాయణ కూరగాయల కొమురయ్య మారం కుమార్ కౌన్సిలర్ కతురోజు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల 27న వేములవాడ పట్టణం లోని మొదటి బైపాస్ రోడ్డులో ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘ కార్యాలయం ప్రారంభిం చబడును ఇట్టి సంఘా కార్యాలయం కు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కమిటీ హాజరగుదురు.

# ప్రమాణ స్వీకారం చేసిన వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మార్కెట్ కమిటీ చైర్మన్ గా చేసిన రొండి రాజు వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కనికరపు రాకేష్



వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ల గా ప్రమాణ స్వీకారం కి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన మ్యాక స్రవంతి గుర్రం విద్యాసాగర్ చీకోటి నాగరాజు దైత కుమార్ ఎస్ కే సాబీర్ చెరుకు శంకర్ ఖమ్మం గణేష్ మానుపాటి పర్శ రాములు కత్తి కనకయ్య రాగిరి నాగరాజు పాలకుర్తి పర్శరామ్ గౌడ్ వస్తాద్ కృష్ణ గౌడ్ నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంత్రి పొన్నం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్లు జడ్పిటిసిలు ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు ప్రజలు టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పలు శుభకార్యాలకు హాజరైన తెలంగాణ టీపీసీసీ ప్రచార కమిటీ

## రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



నీలగిరి వార్త హైదరాబాద్:-

బళ్ళారిలో జరిగిన జె ఎస్ ఆంజనేయులు బళ్లారి అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కనిష్ఠ కుమారుడు వివాహానికి హాజరై ఆశీర్వదించిన టిపిసిసి కో కన్వీనర్ తెలంగాణ టూరిజం పూర్వ చైర్మన్ ఐ వి ఎస్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ శ్రీనివాస్ గుప్తా మరియు ప్రతినిధులు నరేష్ గుప్తా, శ్రీధర్ గుప్తా, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

నాగిరెడ్డిపేట్ మండలం మెల్లకుంట తండా రమావత్ నీల్యా నాయక్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్.

# వివాహ వేడుకలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి: గాంధారి మండలంలోని గండివేట్ గ్రామానికి చెందిన గడ్డం కిష్టగౌడ్ గారి కుమారుడు అనిల్ గౌడ్ వివాహం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకను అధికారికంగా ఆదివారం రోజున కలెక్టరేట్ లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వెంకటస్వామి చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారని, దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారనీ అన్నారు. వర్ధంతి వేడుకలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ జ్యోతి, వెంకట్ రాజు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న వైశ్య కార్పొరేషన్ చైర్మన్‌కాల్వ సుజాత గుప్త



నీలగిరి వార్త హైదరాబాద్: -

నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ ప్రమాణ స్వీకారం చేయించిన తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత .

# సోషల్ మీడియాలో చట్ట వ్యతిరేక పోస్టులు చేస్తే.. ఇక మీ సంగతి అంతే

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




వేములవాడ సిఐ వీరప్రసాద్

వేములవాడ ప్రజలందరికీ రాజకీయ నాయకులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తు పట్టణ పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేశారు సోషల్ మీడియా వేదికగా తప్పుగా వ్యక్తులను కించపరచడం మనోభావాలు దెబ్బ తీసేలా కామెంట్స్ పెట్టడం ఒకరి పై ఒకరు వ్యక్తి గతంగా దూషణలు చేసుకోవడం అసత్య ప్రచారాలు చేయడం కల్పితాలు సృష్టించడం మానుకోవాలి అలా ఎవరైనా చేస్తే చట్ట పరంగా వ్యవహరించాల్సి వస్తుంది అన్నారు అలాగే అనుమతి లేకుండా సమావేశాలు ర్యాలీలు చేపట్టడం శాంతి భద్రతలకు విఘాతం కల్పించడం ఇతరులకి పరువు కి భంగం కలిగే విధంగా వ్యవహరించడం పై కఠినంగా వ్యవహరించాల్సి వస్తుంది అలాంటి పనులు చేస్తే కేసులు కూడా నమోదు చేస్తాం అని హెచ్చరించారు ఇప్పటికే సోషల్ మీడియా వేదిక అయినటువంటి ఫేస్ బుక్ వాట్స్ అప్ గ్రూప్స్ ఎక్స్ వేదిక లో షేర్ చేసిన పోస్ట్ చేసిన వారి పై ఇప్పటికే కేసులు నమోదు చేశామనీ మీకు తెలియజేస్తున్నాము అన్నారు మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా పోలీస్ ల దృష్టికి తీసుకురావాలి వేములవాడ పోలీసులు పత్రిక ప్రకటన విడుదల చేశారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
నాగిరెడ్డిపేట మండలం తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిటి గంగారెడ్డి గారి కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ . కాబోయే వధూవరులకు అభినందనలు తెలపడం జరిగింది.

# ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు

ఖమ్మం, నీలగిరి వార్త



ఖమ్మం నగరం లోని ఎన్నెస్పి క్యాంపులో గల షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహం(ఏ)(బి)లను షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ ఆదివారం ఉదయం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థినిలతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ డిడి కస్తాల విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ సక్రమంగా అందుతుందా లేదా అనే విషయాన్ని తెలుసు కున్నారు. నూతన మెనూ పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి వసతి గృహాల్లో విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని వాటిని ఉపయోగించుకొని ఉన్నత విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఎస్సీ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారిని విజయ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో సెమీ క్రిస్మస్ వేడుకలు





ఖమ్మం, నీలగిరి వార్త
ఖమ్మం విద్యుత్ విశ్రాంత భవనము నందు ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్.నాగేశ్వరరావు అధ్యక్షతన విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ఈ సురేంద్ర ముఖ్య అతిథిగా హాజరు అయి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి , అందరూ శాంతి సమాధానాలతో కలిసి జీవనం సాగించాలని తెలియపరిచినారు . అనంతరము కేకు కట్ చేసి వచ్చిన వారందరికీ పంచడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఖమ్మం , డి.ఈ. టెక్నికల్ వి సిహెచ్ బాబు రావు , డివిజనల్ ఇంజనీర్ రామారావు , విజిలెన్స్ డి ఇ వెంకటేశ్వర్లు , కన్స్ట్రక్షన్ డిఇ హీరాలాల్ , రాములు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు . ఏడి రామకృష్ణ , కోక్య నాయక్ , పురుషోత్తం లు , అకౌంట్స్ స్టాఫ్ , కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా క్రిస్మస్ గీతాలను ఆలపించారు . ఈ కార్యక్రమాన్ని కే. రామారావు , ఎస్ .రామ రావు , తవుర్య , ఎంప్రసాద్ లు సమన్వయ పరిచారు .

# నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు





ఖమ్మం, డిసెంబర్ 22:
ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
ఆదివారం మంత్రి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57 వ డివిజన్ రమణ గుట్టలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్రాంతి నుంచి ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, హౌసింగ్ శాఖ మన జిల్లా మంత్రి దగ్గర ఉంది కాబట్టి ఖమ్మంలో అధికంగా కేటాయింపు ఇవ్వాలని, నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.
రాబోయే 4 సంవత్సరాలలో పేదలకు గతంలో లాగా కాలనీలలో ఇండ్లు నిర్మించి అందించడం జరుగుతుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ ని కలవాలని, అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ క్రింద పనులు ప్రారంభిస్తామని అన్నారు.
ఖమ్మం నగరంలో వరదల కారణంగా ముంపు రాకుండా ఉండేందుకు పనులు చేపట్టేందుకు 250 కోట్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో అటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మొన్న వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా నిపుణుల కమిటీచే అంచనాలు తయారు చేస్తున్నామని అన్నారు.
కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, నేడు 750 మీటర్ల రోడ్డు నిర్మాణం, 330 మీటర్ల డ్రైయిన్ నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసామని, వీటిని వారం రోజులలో ప్రారంభించి మూడు నెలలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని అన్నారు. టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ఏవరైనా అక్రమ నిర్మాణాలు, పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు నమోదు చేసేందుకు పురపాలక కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.
కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 57 వ డివిజన్ అభివృద్ధి కోసం 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసుకుంటామని అన్నారు. ఈ డివిజన్ లో ఉన్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారని, మున్సిపల్ శాఖ, ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలుతీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ యం.డి. రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగాదేవిపాడులో ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం

## శ్రీ చంద్రు నాయక్ ట్రైబల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేత్ర శిబిరం






పెనుబల్లి ,నీలగిరి వార్త
పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామంలో ఆదివారం ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ చంద్రు నాయక్ ట్రైబల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగాదేవి పాడు గ్రామానికి చెందిన బానోతు జగన్ తండ్రి స్వర్గీయ బానోతు సీతారాములు అర్థ వార్షికోత్సవం సందర్భంగా శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలి ఆసుపత్రి వారిచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో కంటి, దంతాల సమస్యలతో వచ్చిన వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి సుమారు 200 మంది పైగా ఉచిత కంటి పరీక్షలు దంత పరీక్షలు నిర్వహించారు. అన్ని రకాల కంటి సమస్యలకు పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా, అన్ని రకాల ఆరోగ్య భీమా సదుపాయాలు కలిగిన ఉద్యోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఆసుపత్రికి తరలించి ఆపరేషన్ చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన నిర్వాహకులను గంగదేవి పాడు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి. నాగేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంది వెంకటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, మానవత్ రాధాకృష్ణ, కుక్కా తిరుపతిరావు, ఓర్సు వెంకన్న, అజ్మీరా రాజేష్, రకావత్ వెంకన్న, కేతవరపు నరసింహారావు, బానోతు శంకర్, ఇస్లావత్ బద్రు, వల్లేపు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు

ఖమ్మం, నీలగిరి వార్త



యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా చూసేందుకు నగరంలోని పలు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ పోలీసుల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి ఆధ్వర్యంలో గంజాయి సేవించేందుకు అడ్డాలుగా చేసుకున్నట్లు భావిస్తున్న పలు ప్రాంతాలలో నిఘా పెట్టిన టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం , ఆదివారం లలో అయా ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో పాటు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం పలు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ పేర్కొన్నారు. ఇకపై కూడా ఇలాంటి ఆకస్మిక దాడులు కొనసాగుతాయని తెలిపారు. నిషేధిత గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించడం, సరఫరా చేయడం లాంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయికి బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరు గుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్ప టికప్పుడు గమనిస్తూ ఉండాలని సూ చించారు. గంజాయి సేవించే అడ్డాలతో పాటు నగరంలోని రోటరీ నగర్ ట్యాంక్, ఎస్ బి ఐ టి కళాశాల పరిసరాలు, మమత వైద్య కళాశాల పరిసరాలు, శాంతి నగర్ పాఠ శాల పరిసరాలు, చర్చి కంపౌండ్ , జహీర్‌పురా పార్క్ పరిసరాలు,ప్రకాష్ నగర్ ,ఎన్టీఆర్ సర్కిల్ ,కొత్త బస్టాండ్, గట్టయ్య సెంటర్ ,సరిత క్లినిక్, సారధి నగర్ దిగువ రైల్వే వంతెన, గొల్లగూడెం పరిసరా ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

# 80 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్



వైరా :
వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలకు మరియు మున్సిపాలిటీ పరిధిలోని 80 లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజల సంక్షేమమే పార్టీ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి కార్యక్రమాలతో భూభారతి అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కని విని ఎరగని రీతిలో సిసి రోడ్లు బీటీ రోడ్లు కొన్ని కోట్లలో శాంక్షన్ చేపించి పనులు చేయించడం జరిగింది. అదేవిధంగా వివిధ గ్రామాలకు అనుసంధానం చేస్తూ లింకు రోడ్లను కూడా పనులు పూర్తిచేయడం జరిగింది వైరా నియోజకవర్గ ప్రజలకు నా వంతుగా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేసుకుంటూ వెళుతున్నానని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అదేవిధంగా రానున్న రోజుల్లో సంక్రాంతి కల్లా అర్హుడైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుంది ఈ ప్రజా పాలనలో ప్రజలే పాలకులుగా వ్యవహరించాలనే సదుద్దేశంతో ఈ ప్రభుత్వం నడుస్తోంది. ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా తోడు ఉంటుందని హామీ ఇస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల వడ్డే నారాయణ , కారేపల్లి తెల్లారి చంద్ర ప్రకాష్ , జూలూరుపాడు మంగీలాల్ ,ఎన్మార్ స్వర్ణ నరేందర్, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ నాయకులు దొడ్డ పుల్లయ్య, పమ్మి అశోక్ , నరవనేని అశోక్ , మట్టూరు వెంకటేశ్వరరావు , పొదిలి హరినాథ్, పనితి శీను, ఇటుకల మురళి,చప్పిడి వెంకటేశ్వర్లు, జవాజి నాగరాజు , మట్టూరి కృష్ణారావు, పాలేటి నరసింహారావు, తేలూరు వీరయ్య, కొప్పురావూరి శబరినాథ్, షేక్ సైదా సూరంపల్లి రామారావు, పెదప్రోలు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో అధికారికంగా వెంకటస్వామి వర్ధంతి కార్యక్రమం



ఖమ్మం, డిసెంబర్- 22
కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు తది తరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా దేశానికి సేవలు అం దించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణ గారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని, ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. స్వర్గీయ వెంకటస్వామి అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ తండ్రికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ఘన నివాళి

## స్వామి గురునాథం అంత్యక్రియల్లో పాల్గొన్న రామ సహాయం



ఖమ్మం:
నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. ద్వారకా నగర్ లోని వారి నివాసానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. స్వామి రమేష్ ను పరామర్శించి.. వివరాలు తెలుసుకున్నారు. స్వామి గురునాథం సతీమణి ఏసు లక్ష్మి, కుమారులు స్వామి అచ్యుతరావు, వెంకట్రావ్, రవికుమార్ లను ఓదార్చారు. దశాబ్దాల కాలం నుంచి వీరి కుటుంబంతో స్నేహం ఉందని, మంచి వ్యక్తిని కోల్పోయామని ఈ సందర్భంగా ఎంపి రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**మంత్రి తుమ్మలతో కలిసి ఎంపీ పరామర్శ**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాంరెడ్డి.. స్వామి రమేష్ కుమార్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు నెల్లూరి భద్రయ్య, షేక్ ఖాజామీయా, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా దధిమదన మహోత్సవం



సత్తుపల్లి , నీలగిరి వార్త

రేజర్ల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రముఖ ప్రవచనకర్త ఉపన్యాస రత్న శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఏడవ రోజు కార్యక్రమంలో "దధిమదన"మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణమాచార్య స్వామి మాట్లాడుతూ ఆనాడు క్షీరసాగర మధనం ఎంత కష్టమో గోపికలు శ్రీకృష్ణుడి కోసం పెరుగును చిలకడం కూడా అలాగే ఉండేదని ఎందుకంటే కృష్ణ అనుగ్రహంతో పాడి అంత సమృద్ధిగా ఉండి కల్తీ లేనటువంటి పాలు పెరుగు విరివిగా కృష్ణ అనుగ్రహంతో లభించినయని అందుకని వారు పెరుగును తిరగడం కూడా అంత కష్టంగా ఉండేదని ఈ ధునురుమాస వ్రతం ఎక్కడ జరుగుతుందో అక్కడ పాడిపంటలకు గాని ఆయురారోగ్యాలకు కానీ లోటు ఉండదని ధనుర్మాస వ్రత మహత్యం ఎలా ఉంటుందంటే వివాహం కానటువంటి వాళ్ళకి వివాహం అయ్యేటట్లు, అతివృష్టి లేకుండా అనావృష్టి లేకుండా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేటట్లుగా ధనుర్మాస వ్రతం జరిగే చోట ఇలాంటి చక్కటి ఫలితాలు కలుగుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాల్లో మంజుభాషిని, ఒగ్గు పుష్పావతి నాగేంద్రమ్మ, లక్ష్మి, సావిత్రి ,ప్రేమలత, మాధవి, కాసర్ల సావిత్రి, ఉమామహేశ్వరి శ్రీను స్వామి రామారావు స్వామి మొదలైన వారు పాల్గొన్నారు.

# స్వామి గురునాథం అంత్యక్రియల్లో పాల్గొన్న రామ సహాయం



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 22:

నగరంలోని ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెందగా.. ద్వారకా నగర్ లోని వారి నివాసానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి వెళ్లి.. మృతదేహం వద్ద ఘన నివాళులర్పించారు. స్వామి రమేష్ ను పరా మర్శించి.. వివరాలు తెలుసుకున్నారు. స్వామి గురునాథం సతీమణి ఏసు లక్ష్మి, కుమారులు స్వామి అచ్యుతరావు, వెంకట్రావ్, రవికుమార్ లను ఓదార్చారు. దశాబ్దాల కాలం నుంచి వీరి కుటుంబంతో స్నేహం ఉందని, మంచి వ్యక్తిని కోల్పోయామని ఈ సందర్భంగా ఎంపి రఘురాంరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**మంత్రి తుమ్మలతో కలిసి ఎంపీ పరామర్శ**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి.. స్వామి రమేష్ కుమార్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నాయకులు నెల్లూరి భద్రయ్య, షేక్ ఖాజామీయా, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి గ్యాంగ్ని పట్టుకున్న ఎస్సై రమాదేవి



నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 22:

మండలంలో ఉదయం సుమారు 8 గంటల సమయంలో వేపలగడ్డ ధనలక్ష్మి వెంచర్ వద్ద కొంతమంది వ్యక్తులు గంజాయి కలిగి ఉన్నారని సమాచారంతొ ఎస్సై రమాదేవి మరియు తోటి సిబ్బంది చంద్రశేఖర్ హెడ్ కానిస్టేబుల్, వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్, రమేష్ కానిస్టేబుల్, తో కలిసి గంజాయి ఉన్న స్థలం వద్దకు వెళ్ళగా అక్కడ ఏడుగురు వ్యక్తులు గంజాయి కలిగి ఉండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై మాట్లాడుతూ ఇరగదీండ్ల రాహుల్, విద్యానగర్ కాలనీ చుంచుపల్లి, బొంకూరు రోహిత్ చుంచుపల్లి, పర్లపల్లి ఉదయ్ కిరణ్ నాగయ్య గడ్డ రామవరం, ముప్పాల అభిషేక్ గాంధీ కాలనీ చుంచుపల్లి అడైకల నిఖిల్, ఇరుదైరాజ్ రాంనగర్ చుంచుపల్లి, సిర్ల సాయి కిరణ్, రామా టాకీస్ కొత్తగూడెం, మనబోతుల సాత్విక్ విద్యానగర్, కొత్తగూడెం అనే వారి వద్ద సుమారు రూపాయలు 45,525 విలువ గల, 1.821 కేజీల గంజాయి మరియు ఒక స్కోడా కారు, ఒక హెూండా స్కూటీ, ఏడు సెల్ ఫోన్లు, స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి ఎఫ్ ఐ ఆర్ జారీ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్టు తెలిపారు.

# అఖిలపక్ష ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మ దహనం

## అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి అఖిలపక్షం డిమాండ్





మధిర, నీలగిరి వార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన అనుచిత వ్యాఖ్యలపై జాతికి క్షమాపణ చెప్పాలని కేంద్ర హెూంమంత్రిని కేంద్ర మంత్రి వర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ అఖిలపక్ష ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేశారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్లమెంట్ సాక్షి గా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను మంత్రి పదవి నుండి తప్పించాలని, దేశ ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకుల మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని దీని ప్రజలంతా గమనించి తిప్పి కొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. డా. అంబేద్కర్ ఒక కులానికో మతానికో ప్రాంతానికో భాషాకో ప్రతినిధికాదని ఆయన ఒక విశ్వ మానవుడని పేర్కొన్నారు. డా. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను వెంటనే మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని పౌరులందరూ సమాన హక్కులతో ఉండాలని అంబేద్కర్ సంవిధానాన్ని రచిస్తే అది తెలియని కేంద్ర హెూం మంత్రి అంబేద్కర్ పట్ల అనుచితంగా కించపరిచే విధంగా మాట్లాడడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, సిపిఎం నియోజకవర్గ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ,మందా సైదులు, పడకంటి మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు చావా వేణు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు అద్దంకి రవి మాజీ సైదిల్లీపురం సర్పంచ్ చిట్టిబాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమనూరు వంశీ సిపిఐ నాయకులు వూట్ల కొండలరావు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు అన్నవరపు సత్యనారాయణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అఖిలపక్ష పార్టీల నిరసన ప్రదర్శన



ఖమ్మం టౌన్, : నీలగిరి వార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్పై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ చేసిన అవమానకర వ్యాఖ్యలను అఖిలపక్ష పార్టీలు ఖండి0చాయి. పార్లమెం టులో అమిత్ షా ఇష్టారాజ్యంగా మాట్లాడారని, ఆయన వైఖరి రాజ్యాంగ విరుద్ధమని , ఆయనను వెంటనే భర్తరఫ్ చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. ఆదివారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యాన ఖమ్మంలోని ధర్నా చౌక్ నుండి జిల్లా పరిషత్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం జరిగిన నిరసన సభలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, యం.యల్. మాస్ లైన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నున్నా నాగేశ్వరరావు, భాగం హేమంతరావు, సి.వై.పుల్లయ్య, ఎస్.డి.హూస్సేన్లు మాట్లడుతూ అం బేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అమిత్షా హెూంమంత్రి అయ్యారని గుర్తు చేశారు. దేశంలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా సమాజ మనుగడ ఉండకూడదని అంబేద్కర్ భావించారనీ, ఆమేరకు రాజ్యాంగంలో రక్షణలు ఏర్పాటు చేశారని వివరించారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, పేదలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే రక్షణగా ఉందని అభిప్రాయపడ్డారు. రాజకీయాల కోసం ఏది పడితే అది రాజ్యాంగ సభలో మాట్లాడటం అమిత్ షా అహంకారానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అంబేద్కర్ పేరును పలకటం ఫ్యాషన్ కాదని, అది సమానత్వం, స్వాతంత్ర్యం, సామాజిక మార్పుకు ప్రతీక అని అన్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చాక దేశంలో హిందూ మతోన్మాదంతో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని, దాని ఆనవాళ్ళు లేకుండా చేయాలని అనేక ఎత్తుగడలు వేస్తూ ఏదో ఒక రూపంలో దళితులు, మైనార్టీలు, ప్రశ్నించే వారిని అణచివేస్తూ హిందూత్వ విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు అంబేద్కర్ పేరు జపం చేసి, అధికారంలోకి వచ్చిన బిజెపి నేడు అంబేద్కర్ పేరు ఎత్తుగూడదని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషించడానికి అనుసరిస్తున్న విధానాలను ప్రతి ఒక్కరూ ఖండిరచాలన్నారు. రాబోయే కాలంలో దళితులు, బహుజనులు, మైనార్టీలు, ప్రశ్నించేవారు పెను ప్రమాదాన్ని ఎదుర్కోవల్సి వస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, సిపిఐ నాయకులు దండి సురేష్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తాటి నిర్మల, ఎం.ఎల్.మాస్లైన్ నాయకులు ఆవుల అశోక్, ర%ఘు%న్నీ, ఎం.సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మెరుగు సత్యనారాయణ, సిఐటియు నాయకురాలు పిన్నింటి రమ్య, ఖమ్మం 1టౌన్ కార్యదర్శి ఎస్.కె.నాగుల్మీరా, 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, 3 టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గాలా నైట్స్ ఈవెంట్స్ పోస్టులను ఆవిష్కరించిన యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్



ఖమ్మం : నీలగిరి వార్త

ఈనెల 31వ తారీఖు టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం గాలా నైట్స్ పేరుతో నిర్వహించబడే ఈవెంట్స్ పోస్టులను యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్ చేతుల మీదుగా నిర్వాహకులు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గాలా నైట్స్ ఈవెంట్స్ నాన్ స్టాప్ మ్యూజిక్ , ఫుడ్ స్టాల్స్ , ఫన్ %డ% ఎంటర్టైన్మెంట్ విత్ డాల్స్ లైవ్ పెర్ఫార్మన్సెస్ , లైవ్ దాండియా పెర్ఫార్మన్సెస్ వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు వియూకే ప్రాంక్స్ ఉపేందర్ , సాయి కళ్యాణ్ , నజీర్ , ఖమ్మం అప్డేట్స్ పవన్ , బలరాం , దీపక్ , ప్రవీణ్ , గండికోట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

# డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి .... మంత్రి తుమ్మల



నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఈరోజు క్యాంపు కార్యాలయంలో గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ , %ణజజ% అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ , కార్పోరేటర్లు కమర్తపు మురళి , మలీదు వెంకటేశ్వర్లు , లకావత్ సైదులు నాయకులు సాధు రమేష్ రెడ్డి , పాలెపు వెంకటరమణ , డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు

## ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన జావేద్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 22:

జీసస్ క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పేరం యశ్వంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ... జీసస్ క్రీస్తు బోధనలు జాలీ దయా ప్రేమ కరుణతో కూడి ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, జాలీ, దయా కరుణతో ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి వారం బాధితుల నుండి వినతులు స్వీకరించి ముగ్గురు మంత్రుల ద్వారా ఆయా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. డివిజన్ స్థాయి అధ్యక్షులు వినతులు స్వీకరించి వాటికి తగు పరిష్కారాలు అయ్యే విధంగా కృషి చేస్తారనీ అన్నారు. ప్రజలు తప్పుడు ఆరోపణలు నమ్మొద్దని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడమే పని గా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా ముగ్గురు మంత్రులు సారథ్యంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా నగర కాంగ్రెస్ వారికి అండగా ఉండి సమస్యను ప్రభుత్వం దృష్టికి పోయేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జీసస్ జీవితం జాలీ దయా ప్రేమ కరుణకు ప్రతికగా అని అన్నారు. ప్రతి ఒక్కరిపై జాలీ దయా ప్రేమ చూపించాలనేదే జీసస్ సిద్ధాంతం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సిద్ధాంతంతో ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ బిహెచ్ రబ్బానీ, సేవదల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు విప్లవ్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు



కొంటేముక్కుల నాగేశ్వరరావు, నల్లమల సత్యం బాబు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనందరావు, వేజెండ్ల సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, బండి మాధవరావు, ముక్రం, జాని, శ్రీశైలం, చల్ల ప్రతిభ రెడ్డి, భూక్యా సురేష్, డివిజన్ అధ్యక్షులు షేక్ వసీం, సయ్యద్ మహమూద్, సత్యాల వెంకటేశ్వర్లు, నాగటి చంద్రం, కందుల శ్రీను, కొలికపొంగు రమేష్ బండి నాగేశ్వరరావు, షేక్ రజి, బోజెడ్ల సత్యనారాయణ,ఫరీద్ ఖాద్రీ, భూక్యా రమేష్, యడవల్లి వీరయ్య, ఆర్కే కటబతిని, పర్వత శ్రీను, వేస్త చలపతి అజ్మీరా ఉపేందర్,వెంకటేశ్వర్లు, షేక్ జాహిర్, తెజవత్ సక్రు, పాషా, తది తరులు పాల్గొన్నారు......

# జి.హెూసల్లి గ్రామ ఎస్సీలకు సమానత్వపు హక్కు కల్పించాలి

## స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా ఏం లాభం?: రామతీర్థం అమరేష్

ఆదోని నీలగిరి వార్త (22 డిసెంబర్)

ఆదోని మండలం జి హెూసల్లి గ్రామంలో మాకు సమానత్వపు హక్కు కల్పించండి అంటూ నిన్నటి రోజున వేటు న్యూస్ లో వచ్చిన కథనం ప్రకారం ఈరోజు నిజ నిజాలు తెలుసు కోవడానికి బిఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమరేష్ జిల్లా కార్యదర్శి ప్రసన్నకుమార్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు సుమల చార్లెస్ లు జి హెూసల్లి గ్రామాన్ని సందర్శించి బాదిత ఎస్సి కులస్తులతో మాట్లాడటం జరిగింది. వారి తెలిపిన వివరాలు ప్రకారం నాయకులు మాట్లాడుతూ జి హెూసల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం ఆంగారంగా వైభవంగా మారెమ్మ, సుంకలమ్మ దేవతలకు కుంభాలు వెలుతు దేవర ఘనంగా జరుపుకుంటారు, శతాబ్దాల కాలం నుండి ఎస్సీ కుల స్తులను ఈ గ్రామంలో కుంభాలు చిట్టచివరగా వెళ్లాలని కట్టు బాట్లు పెట్టారు, మొదటగా రెడ్డి, కులస్తులు తరువాత కురువ, వడ్డెర, బోయ, మంగలి, చాకలి మొత్తం బీసీ కులాలన్నీ అయిపోయిన తర్వాత ఎస్సీ కులస్తులు వెళ్లాలని కట్టుబాట్లు గ్రామంలో ఉంది. దీని ద్వారా అక్కడ ఎస్సీ ప్రజలు కుంభాలు వెళ్లేసరికి రాత్రి 07 లేదా 08 గంటల సమయం అవుతుంది, ఆ సమయంలో పొట్టేలును కోసుకొని తినేసరికి రాత్రి 12 అవుతుంది, వచ్చిన చుట్టాలు, పిల్లలు చుట్టుపక్కల ఇళ్లల్లో సంతోషంగా మటన్ చేసుకొని తింటూ ఉంటే ఎస్సీలు మాత్రం రాత్రి 12 వరకు మటన్ కోసం వెయిట్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది, అక్కడ కొంతమంది యువత మాకు బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన



రాజ్యాంగం ప్రకారం సమానత్వపు హక్కులు కావాలి మేము కూడా ఉదయాన్నే కుంభాలు వెళ్లి ఉన్నత కుల స్తులతో సమానంగా ఉంటాం, మా పిల్లలు మా చుట్టాలు కూడా అందరితో సమానంగా భోజనాలు చేయాలని కోరుకున్నారు, అందుకు గాను వారు ఆదోని సబ్ కలెక్టర్ కు, ఆదోని డిఎస్పీ సంబంధిత పెద్ద తుంబలం ఎస్ఐ మేము మొదటగా ఉన్నత కులాలతో సమానంగా కుంభాలు వెళ్తామని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయాన్ని బిఎస్ఎస్ స్టేట్ లీడర్ రామతీర్థం అ మరేష్ సబ్ కలెక్టర్ ఫోన్లో అడగడం జరిగింది, అందుకు సబ్ కలెక్టర్ కూడా నిజమే సమస్య నా దృష్టికి వచ్చింది చర్యలు తీసుకుంటాం, విచారణ చేసి ఎస్సీలకు సమానత్వపు హక్కు కల్పిస్తామని చెప్పడం జరిగింది. తక్షణమే కార్యనిర్వాహక అధికారులు అందరూ జి హెూసల్లి గ్రామంలో నెలకొన్న ఈ వివక్షతను ఈ కట్టుబాట్లను తుడిచివేసి మనుషులందరూ సమా నమేనని వారికి తెలియజేసి ఎస్సీలను మొదటగా కుంబాలు వెళ్లేటట్లుగా చొరవ తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. భారీ ఎత్తున వారికి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ప్రశాంతంగా పండుగ జరిపించాలని కోరారు, వివక్షతకు గురి అయిన అంటరాని ప్రజలకు నిరంతరం మా ప్రాణాలు పోయేంతవరకు జాతి కోసం ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి హెూసల్ని గ్రామస్తులు రాము, రాఘవ, మల్లికార్జున, బసవరాజు, సురేష్, రాఘవేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.